# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 3 సంచిక : 41 గురువారం 5 డిసెంబర్ 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


## ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధం

- గవర్నర్‌ను కలిసిన 'మహాయుతి' నేతలు
- బీజేపీ ఎల్‌పీ నేతగా ఫడ్నవిస్ ఎన్నికతో మూడోసారి ముఖ్యమంత్రిగా ఆయన పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగగమైంది
- గురువారంనాడు ముంబైలోని ఆజాద్ గ్రౌండ్స్‌లో ప్రమాణస్వీకారం కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు
- దేవేంద్ర ఫడ్నవిస్ ముఖ్యమంత్రిగా, ఉప ముఖ్యమంత్రులుగా ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ ప్రమాణ స్వీకారం చేస్తారని బీజేపీ వర్గాల సమాచారం.



## శీతాకాలంలో వేడివేడిగా సమావేశాలు

- ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపేందుకు ప్రతిపక్షాలు ప్లాన్ చేస్తున్నాయి.
- ఈ సారి అసెంబ్లీ సెషన్ కాస్త స్పెషల్‌గా ఉండే అవకాశం
- కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా తాము చేసిన పనులను అసెంబ్లీ వేదికగా బలంగా వినిపించాలని అధికార పక్షం భావిస్తోంది.
- వన్ ఇయర్‌లో చేసిన అభివృద్ధిని అసెంబ్లీలో చర్చకు పెట్టబోతుందట
- ఏడాది కాలంలో రైతాంగానికి 58 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూర్చినట్లు సభా వేదికగా వివరిస్తారట.



హైదరాబాద్

అసెంబ్లీ సమావేశాలకు అంతా రెడీ అవుతోంది. ఇటు అధికార పక్షం, అటు విపక్షాలు కూడా అందుకు సర్వం సిద్ధం చేసుకుంటున్నాయి. డిసెంబర్ 9 నుంచి జరగనున్న వింటర్ సెషన్‌లో అపోజిషన్‌ను కార్నర్ చేసేందుకు అధికారి పార్టీ.. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపేందుకు ప్రతిపక్షాలు ప్లాన్ చేస్తున్నాయి. దీంతో ఈ సారి అసెంబ్లీ సెషన్ కాస్త స్పెషల్‌గా ఉండే అవకాశం ఉంది. కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా తాము చేసిన పనులను అసెంబ్లీ వేదికగా బలంగా వినిపించాలని అధికార పక్షం భావిస్తోంది.వన్ ఇయర్‌లో చేసిన అభివృద్ధిని అసెంబ్లీలో - మిగతా3లో



## ప్రతి ప్రయాణీకుడి టిక్కెట్‌పై 46 శాతం సబ్సిడీ

- రైల్వే మంత్రి కీలక ప్రకటన
- ప్రయాణికులకు సబ్సిడీపై రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతి ఏటా రూ.56,993 కోట్లు వెచ్చిస్తోందని
- ప్రతి రూ.100 ప్రయాణ సేవకు రూ. 54 మాత్రమే వసూలు
- ప్రభుత్వం దేశంలోని చిన్న, మధ్యతరహా రైల్వే స్టేషన్‌లను అభివృద్ధి చేస్తున్నట్లు వైష్ణవ్ వెల్లడి

# ప్రపంచంలో మేటి ఐటీ

- జాక్ పాట్ కొట్టిన రేవంత్ ప్రభుత్వం
- తెలంగాణ ప్రభుత్వంతో గూగుల్ కంపెనీ కీలక ఒప్పందం
- హైదరాబాద్‌లో ఈ సేఫ్టీ సెంటర్ ఏర్పాటు చేసేందుకు గూగుల్ సంస్థ ముందుకు రావటం చాలా ఆనందంగా, గర్వంగా ఉందన్నారు.
- ప్రపంచంలో మేటీ ఐటీ, ఇన్నోవేషన్ హబ్‌గా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది
- డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందంజలో ఉందన్నారు
- 'ప్రపంచ వ్యాప్తంగా ఐటీ, ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ అభివృద్ధికి హైదరాబాద్ కేంద్రంగా ఉంది



హైదరాబాద్

తెలంగాణలో భారీ పెట్టుబడులకు గూగుల్ కంపెనీ సిద్ధమైంది. అందులోభాగంగా తెలంగాణ ప్రభుత్వంతో గూగుల్ కంపెనీ కీలక ఒప్పందం చేసుకుంది. దేశంలోనే మొట్టమొదటి గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ (జీఎస్ఈసీ) రాజధాని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు ఆ కంపెనీ ముందుకు వచ్చింది. బుధవారం హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో గూగుల్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ రాయల్ హాన్సెన్ సారధ్యంలో కంపెనీ ప్రతినిధి బృందం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా గూగుల్ ప్రతినిధి బృందంతో వారు కీలక అంశాలను చర్చించారు. అనంతరం ఒప్పందం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ఈ సేఫ్టీ సెంటర్ ఏర్పాటు చేసేందుకు గూగుల్ సంస్థ ముందుకు రావటం చాలా ఆనందంగా, గర్వంగా ఉందన్నారు. గూగుల్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య ఒప్పందం చేసుకోవటంతో మరోసారి హైదరాబాద్ మహానగరం ప్రపంచంలో మేటీ ఐటీ, ఇన్నోవేషన్ హబ్‌గా అందరి దృష్టిని ఆకర్షిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. గూగుల్ చీఫ్ ఇన్ఫర్మేషన్ - మిగతా3లో

## సింహాల్లా పోరాడుతున్న మా కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

. మరో నాలుగేండ్లు ఈ పోరాటాన్ని ఉధృతంగా ముందుకు తీసుకెళ్లాలని

కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు కొన్ని అబద్దాలు పదేపదే వల్లె వేస్తుంటే బాధ అనిపిస్తుంది

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నిన్నటికి సంవత్సరం అయింది

ఈ రోజు తెలంగాణ భవన్ జనతా గ్యారేజ్‌గా మారింది

హైడ్రా, మూసీ బాధితులతో పాటు పలువురు క్యూ కడుతున్నారు.



హైదరాబాద్

కార్యక్షేత్రంలో ప్రతి రోజు కాంగ్రెస్ ప్రభుత్వంతో తలపడుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలకు, కేసులకు వెరవకుండా సింహాల్లా పోరాడుతున్న మా పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మరో నాలుగేండ్లు ఈ పోరాటాన్ని ఉధృతంగా ముందుకు తీసుకెళ్లాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు కొన్ని అబద్దాలు పదేపదే వల్లె వేస్తుంటే బాధ అనిపిస్తుంది. ఒక అబద్దాన్ని వందసార్లు చెప్తే నిజమైపోతదనే నానుడి - మిగతా3లో

## ప్రోబా3లో సాంకేతిక లోపం..

- పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం వాయిదా
- కృత్రిమ సూర్య గ్రహణాన్ని సృష్టించడం ద్వారా భానుడి గుట్టు విప్పేందుకు ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ)కు చెందిన ప్రోబా-3 మిషన్ శాటిలైట్లను ఇస్రో నింగిలోకి పంపుతున్నది
- ప్రోబా-3 మిషన్‌లో రెండు ఉపగ్రహాలు (కరోనాగ్రాఫ్ స్పేస్‌క్రాఫ్ట్, ఆక్యుల్టర్ స్పేస్‌క్రాఫ్ట్) ఉన్నాయి
- మొత్తం దాదాపు 550 కిలోల బరువు ఉండే ఈ ఉపగ్రహాలను అతి దీర్ఘవృత్తాకార కక్ష్యలో ప్రవేశపెడతారు





## ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయస్సును మార్చే ప్రతిపాదన లేదు

- ఉద్యోగుల పదవీ విరమణ వయస్సుపై క్లారిటీ ఇచ్చిన కేంద్రం
- ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 ఏండ్లుగా ఉన్నది
- యువతకు ఉపాధి కల్పించే విధానాలు, కార్యక్రమాలను రూపొందించడంలో ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది

# మోదం.. ఖేదం

## ఏడాది రేవంత్ పరిపాలన

ఏడాది పరిపాలన పూర్తయిన తర్వాత ఎవరికైనా కూడా ఆత్మ పరిశీలన ఉంటుంది. సింహావలోకనం కూడా ఉంటుంది. మరి రేవంత్ రెడ్డికి తెలంగాణలో ఎలాంటి పరిస్థితి ఎదురవుతోంది? ఆయన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చారా? హైకమాండ్ లక్ష్యాలను సాధించారా? ఎటువంటి సవాళ్లను ఎదుర్కొంటున్నారు? ఎటువంటి సమస్యలను కొని తెచ్చుకున్నారు?ముఖ్యమంత్రిగా ఏడాది కాలం పూర్తిచేసుకుని రెండవ ఏడాదిలోకి రేవంత్ ప్రవేశించారు. ప్రభుత్వ అధినేతగా తన మార్క్ చూపించడంతోపాటు.. మార్పును కూడా ప్రజలకు అనుభవంలోకి తెచ్చారు. తన బృందంతో కలిసి పనిచేస్తూ కొత్త కొత్త విజయాలను నమోదు చేశారు.



# ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధం

**ముంబై:** మహారాష్ట్రలో 'మహాయుతి' కూటమి కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. బీజేపీ లెజిస్లేచర్ పార్టీ నేతగా ఎన్నికైన దేవేంద్ర ఫడ్నవిస్ కూటమి భాగస్వాములైన ఏక్‌నాథ్ షిండే అజిత్ పవార్‌తో కలిసి గవర్నర్ రాధాకృష్ణన్‌ను రాజ్‌భవన్‌లో బుధవారం మధ్యాహ్నం కలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరారు.
దీనికి ముందు, బుధవారం ఉదయం విధాన్ భవన్‌లో జరిగిన మహారాష్ట్ర బీజేపీ లెజిస్లేచర్ పార్టీ నేతగా దేవేంద్ర ఫడ్నవిస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన ఎన్నికను గుజరాత్ మాజీ మంత్రి, బీజేపీ కేంద్ర పరిశీలకులు విజయ్ రూపాని అధికారికంగా ప్రకటించారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కూడా కేంద్ర పరిశీలకులుగా హాజరయ్యారు. బీజేపీ ఎల్పీ నేతగా ఫడ్నవిస్ ఎన్నికతో మూడోసారి ముఖ్యమంత్రిగా ఆయన పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగగమైంది. గురువారంనాడు ముంబైలోని ఆజాద్ గ్రౌండ్స్‌లో ప్రమాణస్వీకారం కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. దేవేంద్ర ఫడ్నవిస్ ముఖ్యమంత్రిగా, ఉప ముఖ్యమంత్రులుగా ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ ప్రమాణ స్వీకారం చేస్తారని బీజేపీ వర్గాల సమాచారం.
మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 20న జరుగగా, ఫలితాలు నవంబర్ 23న వెలువడ్డాయి. 'మహాయుతి'



కూటమి అత్యధిక సీట్లతో ఘనవిజయం సాధించింది. కూటమిలోని ప్రధాన భాగస్వామ్య పార్టీ అయిన బీజేపీ 132 సీట్లతో ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. దీంతో ఈసారి సీఎం పదవిని తమ పార్టీనే చేపట్టాలని, తద్వారా మహారాష్ట్రలో బీజేపీని మరింత బలోపేతం చేయాలని బీజేపీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. బీజేపీ పెద్దల నిర్ణయానికి కట్టుబడి ఉంటామని షిండే ప్రకటించడంతో ప్రభుత్వం ఏర్పాటులో తలెత్తిన ప్రతిష్టంభనకు తెరపడింది.

## ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయస్సును మార్చే ప్రతిపాదన లేదు



సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సులో మార్పులు జరగబోతున్నాయని ఊహాగానాలు వెలువడుతున్న వేళ.. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సుపై కేంద్రం క్లారిటీ ఇచ్చింది. ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయస్సును మార్చే ప్రతిపాదన ఏదీ తమవద్ద లేదని కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. లోక్‌సభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో మంత్రి ఈ విషయాన్ని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 ఏండ్లుగా ఉన్నది. యువతకు ఉపాధి కల్పించే విధానాలు, కార్యక్రమాలను రూపొందించడంలో ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. ఖాళీగా ఉన్న పోస్టులను ఎప్పటికప్పుడ భర్తీ చేయాలని సంబంధిత శాఖలు, విభాగాలను ఆదేశిస్తున్నట్లు చెప్పారు. రోజ్‌గార్ మేళాల ద్వారా అన్ని కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, స్వయంప్రతిపత్తి సంస్థలు, విద్య, ఆరోగ్య రంగాల్లోని సంస్థల్లో మిషన్ మోడ్‌లో ఖాళీలను భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ప్రభుత్వంలో ఉండేందుకు షిండే అంగీకరించారు

**ముంబై:** మహారాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా ఎంపికైన దేవేంద్ర ఫడ్నవిస్ ప్రభుత్వం ఏర్పాటుకు తమను ఆహ్వానించాల్సిందిగా గవర్నర్‌ను బుధవారం మధ్యాహ్నం కోరారు. ఆయనతో పాటు 'మహాయుతి' భాగస్వామ్య నేతలైన ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ సైతం గవర్నర్‌ను కలిశారు. అనంతరం ఫడ్నవిస్, షిండే సంయుక్తంగా మీడియా ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య మైత్రీబంధం వెల్లివిరిసింది. ఎన్నికల ఫలితాలకు, సీఎం ప్రకటనకు మధ్య రెండు వారాల జాప్యం తలెత్తడాన్ని తేలిగ్గా కొట్టివేశారు. సీఎం పదవి అనేది కేవలం సాంకేతిక అంశమేనని, తామిద్దరూ కలిసికట్టుగా నిర్ణయాలు తీసుకుంటామని, ఇక ముందు కూడా అదే కొనసాగుతుందని ఫడ్నవిస్ తెలిపారు.

**షిండేకు ప్రత్యేక కృతజ్ఞతలు: ఫడ్నవిస్**

ఏక్‌నాథ్ షిండేకు ఫడ్నవిస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, మంగళవారంనాడు ఆయనను తాను కలిసానని, మంత్రివర్గంలో కొనసాగాలని తాను కోరానని చెప్పారు. "నా కోరికను ఆయన కాదనరని నమ్మకంగా ఉన్నాను. ముఖ్యమంత్రి పదవి అనేది కేవలం మా మధ్య ఒక సాంకేతిక ఒప్పందమే. కలిసికట్టుగానే మేము నిర్ణయాలు తీసుకుంటాం. ఆ విధంగానే ముందుకు వెళ్తాం" అని తెలిపారు.

**సీఎంగా మేమే సిఫారసు చేశాం: షిండే**

ఏక్‌నాథ్ షిండే మాట్లాడుతూ, రెండున్నరేళ్ల క్రితం ముఖ్యమంత్రిగా తన పేరును ఫడ్నవిస్ సిఫారసు చేశారని, ఈసారి ముఖ్యమంత్రి పదవికి ఆయన పేరును తాము సిఫారసు చేశామని తెలిపారు.



**బీజేపీ కీలక సమావేశంతో ఉత్కంఠకు తెర**

ముఖ్యమంత్రి పదవికి ఫడ్నవిస్, షిండే మధ్య పోటీకి బుధవారంనాడు జరిగిన బీజేపీ లెజిస్లేచర్ పార్టీ సమావేశంతో తెరపడింది. పార్టీ కేంద్ర పరిశీలకులు సమక్షంలో మహారాష్ట్ర బీజేపీ లెజిస్లేచర్ పార్టీ నేతగా ఫడ్నవిస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో ఆయన సీఎం పదవిని చేపట్టేందుకు మార్గం సుగమమైంది. రెండు వారాల ఉత్కంఠకు సైతం తెరపడింది. అనంతరం కొద్ది సేపటికే షిండే, అజిత్ పవార్‌తో కలిసి ఫడ్నవిస్ రాజ్‌భవన్‌కు చేరి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా గవర్నర్ రాధాకృష్ణన్‌కు విజ్ఞాపన పత్రం అందజేశారు.

**'మహా' సర్కార్ కొలువుతీరేందుకు ముహూర్తం ఫిక్స్**

మహారాష్ట్రలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు బీజేపీ సారథ్యంలోని 'మహాయుతి' కూటమిని గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆహ్వానించారు. ప్రభుత్వం ఏర్పాటుకు తమను ఆహ్వానించాల్సిందిగా దేవేంద్ర ఫడ్నవిస్ తమ కూటమి భాగస్వామ్య పార్టీ నేతలైన ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌తో కలిసి గవర్నర్‌ను కోరిన కొద్దిసేపటికే ఆయన గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. డిసెంబర్ 5వ తేదీ గురువారం సాయంత్రం 5.30 గంటలకు ప్రమాణస్వీకారం ఉంటుందని గవర్నర్‌తో సమావేశానంతరం ఫడ్నవిస్ మీడియా సంయుక్త సమావేశంలో తెలిపారు. ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌తో కూడా పాల్గొన్నారు. "గవర్నర్‌ను మేము కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మద్దతు లేఖలను అందజేశాం. మహాయుతి కూటమి ముఖ్యమంత్రిగా నేను ప్రమాణస్వీకార చేసేందుకు మా భాగస్వామ్య పార్టీలైన శివసేన, ఎన్‌సీపీ మద్దతు లేఖలు ఇచ్చాయి. గవర్నర్ మా విజ్ఞప్తులను ఆలకించి గురువారం మధ్యాహ్నం 5.30 గంటలకు ప్రమాణస్వీకారానికి మమ్మల్ని ఆహ్వానించారు" అని ఫడ్నవిస్ తెలిపారు. సీఎం పోస్టుకు తన పేరును సిఫారసు చేస్తూ ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌లు గవర్నర్‌కు లేఖలు అందజేసినట్టు కూడా ఫడ్నవిస్ తెలిపారు. తమతో ఉన్న ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు సైతం మద్దతు లేఖలు ఇచ్చినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి పదవులు కేవలం సాంకేతక పరమైన పదవులేనని, మహారాష్ట్ర కోసం తామంతా కలిసికట్టుగా పనిచేస్తామని చెప్పారు. తదుపరి సమావేశంలో ఇతర మంత్రులెవరనేది నిర్ణయిస్తామని తెలిపారు.

## ప్రతి ప్రయాణీకుడి టిక్కెట్‌పై 46 శాతం సబ్సిడీ..



దేశంలోని ప్రతి రైల్వే ప్రయాణీకుడికి ప్రయాణ టిక్కెట్‌పై 46 శాతం సబ్సిడీ ఇస్తున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం తెలిపారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, రైల్వే మంత్రిత్వ శాఖ ప్రయాణీకుల కోసం సబ్సిడీపై ప్రతి సంవత్సరం 56,993 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందని వెల్లడించారు. వృద్ధులు, గుర్తింపు పొందిన జర్నలిస్టులకు గతంలో ఇచ్చిన సబ్సిడీని పునరుద్ధరించే అవకాశం గురించి అడిగినప్పుడు వైష్ణవ్ ఈ మేరకు స్పందించారు. ప్రయాణికులకు సబ్సిడీపై రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతి ఏటా రూ.56,993 కోట్లు వెచ్చిస్తోందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

**ప్రతి 100 రూపాయలకు**

ఈ క్రమంలో ప్రతి రూ.100 ప్రయాణ సేవకు రూ. 54 మాత్రమే వసూలు చేస్తున్నట్లు చెప్పారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని ప్రభుత్వం దేశంలోని చిన్న, మధ్యతరహా రైల్వే స్టేషన్‌లను అభివృద్ధి చేస్తున్నట్లు వైష్ణవ్ వెల్లడించారు. మహారాష్ట్రలోని షోలాపూర్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపీ ప్రణితి షిండే లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆటగాళ్ల రైలు ప్రయాణంలో సబ్సిడీపై ఒక ప్రశ్న అడిగారు. క్రీడాకారులు క్రీడల్లో పాల్గొనేందుకు దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సి ఉంటుందని ప్రణితి షిండే తన ప్రశ్నలో పేర్కొన్నారు. ప్రణితి షింద్ అడిగిన ప్రశ్నకు రైల్వే మంత్రి సమాధానమిచ్చారు.

**చిన్న, మధ్య తరహా రైల్వే స్టేషన్ల అభివృద్ధి**

ప్రభుత్వం రూ. 56,993 కోట్ల సబ్సిడీని ఇచ్చే రైల్వే ప్రయాణీకులలో క్రీడాకారులు కూడా ఉన్నారని వెల్లడించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని ప్రభుత్వంలో దేశం మొత్తం రోడ్ల ద్వారా అనుసంధానించబడినట్లుగా తెలిపారు. దేశంలోని చిన్న, మధ్యతరహా రైల్వే స్టేషన్‌లను కూడా అభివృద్ధి చేశామని అశ్విని వైష్ణవ్ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఇది తెలిసిన నెటిజన్లు తాము రైళ్లలో ప్రయాణం కోసం చెల్లిస్తున్న మొత్తం సబ్సిడీ ద్వారా వస్తుందా అని పలు రకాలుగా కామెంట్లు చేస్తున్నారు. మరికొంత మంది మాత్రం ప్రత్యేక తరగతులకు చెందిన వారికి మాత్రమే సబ్సిడీ ఇస్తున్నారని అంటున్నారు.

## గూండా యాక్ట్ కఠినంగా ఉంది..



గూండా, సామాజిక వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కఠినంగా ఉందని సుప్రీంకోర్టు బుధవారం పేర్కొంది. పిటిషన్‌పై విచారణ సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. 2023 మేలో గూండా చట్టం కింద పెండింగ్‌లో ఉన్న విచారణలను నిలిపివేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు తిరస్కరించింది. దాంతో పిటిషన్ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. విచారణకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. ఈ పిటిషన్ గతేడాది నవంబర్‌లో సుప్రీంకోర్టు యూపీ ప్రభుత్వ స్పందన కోరింది. దీంతో గ్యాంగ్‌స్టర్ చట్టం కింద పిటిషనర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా సుప్రీంకోర్టు స్టే విధించింది. విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫున న్యాయవాదులు గౌరవ్ అగర్వాల్, తన్వి దూబే వాదనలు వినిపించారు. యూపీ గ్యాంగ్‌స్టర్ చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ఎఫ్ఐఆర్ నిరాధారమని పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్ దాఖలు చేయడం న్యాయ ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని పిటిషనర్ ఆరోపించారు. పిటిషనర్‌పై గ్యాంగ్‌స్టర్ల చట్టాన్ని వర్తింపజేయడం పక్షపాతంతో కూడుకున్నదని, ఇది పోలీసు, న్యాయ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడమేనని పిటిషనర్ పేర్కొన్నారు. బుధవారం పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. తొలుత 1986 చట్టంలోని సెక్షన్ల కింద అక్రమ మైనింగ్ కేసు నమోదు చేశారని.. ఒకే అభియోగంపై రెండుసార్లు కేసు నమోదైందన్నారు. గూండా చట్టాన్ని విమర్శించిన ధర్మాసనం దాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఈ చట్టంలోని కొన్ని నిబంధనల రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన మరో పిటిషన్‌ను కూడా కోర్టు విచారిస్తుందని ధర్మాసనం తెలిపింది. అంతకుముందు హైకోర్టులో పిటిషనర్ తరఫు న్యాయవాది గ్యాంగ్‌స్టర్ చట్టం కింద నమోదైన కేసులో తనను ఇరికించారని వాదనలు వినిపించారు. పిటిషనర్ పేరు లేని మరో కేసు ఆధారంగానే గ్యాంగ్‌స్టర్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఆయన తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు.

# కేరళ, కర్ణాటకలు అతలాకుతలం

**చెన్నై :** మూడు రోజులపాటు తమిళనాడు, పుదుచ్చేరిని వణికించిన ఫెంగల్ తుఫాన్.. ఇప్పుడు కేరళ, కర్ణాటకపై ప్రభావం చూపుతోంది. దీని ప్రభావంతో రెండు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ఫెంగల్ తుఫాను ప్రభావం ఇంకా కొనసాగుతోంది. ఇప్పటికే తమిళనాడు, పుదుచ్చేరిలో తుఫాన్ ప్రబావంతో మూడు రోజులు అతిభారీ వర్షాలు కురిశాయి. దీంతో రెండు రాష్ట్రాలు చిగురుటాకులా వణికాయి. ప్రాణ నష్టం జరుగకపోయినా తీవ్ర ఆస్తినష్టం జరిగింది. తాజాగా పశ్చిమ?మధ్య వైపు కదిలిన ఫెంగల్ తుఫాన్.. ఇప్పుడు కేరళ, కర్ణాటకపై ప్రభావం చూపుతోంది. తెలంగాణలోనూ వర్షాలు కురుస్తున్నాయి. తుఫాన్ బలహీనపడుతుందని ఐఎండీ తెలిపినా, వర్షాలు మాత్రం ఆగడం లేదు. తాజాగా కేరళకు ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. కేరళలోని మలప్పురం, కోజికోడ్, వాయనాడ్, కన్నూర్‌లో గడిచిన 24 గంటల్లో 20 సెం.మీల కన్నా ఎక్కువ వర్షపాతం నమోదైంది. మొదట కొట్టాయం, పతనంతిట్టలను ఆరెంజ్ అలర్ట్‌లో ఉంచింది, అయితే వాతావరణ పరిస్థితులు మరింత దిగజారడంతో ఇది ఎరుపు రంగుకు అప్‌గ్రేడ్ చేయబడింది. వాతావరణ హెచ్చరికల దృష్ట్యా, పతనంతిట్ట, కొట్టాయం మరియు వాయనాడ్‌లోని జిల్లా యంత్రాంగం డిసెంబర్ 2, సోమవారం అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది. ఇందులో పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీలు కూడా ఉన్నాయి. కేరళ స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ నివాసితులు, ముఖ్యంగా కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాల్లోని వారు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. నదీ తీరాలు, డ్యామ్‌ల సమీపంలో నివసించే ప్రజలు ముందుజాగ్రత్తగా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా ప్రధాన రహదారులపై నీరు నిలిచిపోవడం, మేఘాల కారణంగా చీకటి నేపథ్యంలో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. నవంబర్ 30న తమిళనాడు, పుచదుచ్చేరి తీరాలను తాకిన ఫెంగల్ తుఫాను డిసెంబర్ వరకు ఈ ప్రాంతాన్ని ప్రభావితం చేసింది. డిసెంబర్ 1 సాయంత్రం నాటికి వ్యవస్థ బలహీనపడి అల్పపీడనంగా మారిందని

## వచ్చేసిన నాగాస్త్ర

**బెంగళూరు :** భారత సైన్యానికి అత్యాధునిక డ్రోన్లు అందుబాటులోకి వచ్చాయి. ఆత్మాహుతి డ్రోన్లుగా పిలిచే నాగాస్త్ర 1 తో ఇప్పుడు భారత సైనికులకు మరికొంత ఆయుధ బలం వచ్చి చేరినట్టయింది. రాత్రి వేళ కూడా టార్గెట్‌ని ఛేధించడం వీటి స్పెషాలిటీ. స్వదేశీ పరిజ్ఞానంతో నాగపూర్‌కు చెందిన సోలార్ ఇండస్ట్రీస్ వీటిని తయారు చేసి, భారత సైన్యానికి అందించింది. జీపీఎస్ ఆధారంగా కూడా నాగాస్త్ర 1 డ్రోన్లు పనిచేస్తాయి. చైనా సరిహద్దుకు సమీపంలోని లడఖ్‌లోని నుబ్రా వ్యాలీలో ఈ నాగాస్త్రం పరీక్షలు జరిగాయి. అంటే భవిష్యత్తులో సర్జికల్ స్ట్రైక్స్ కోసం యుద్ధ విమానాల అవసరం లేదన్నమాట. ఈ డ్రోన్ల ద్వారా శత్రువుల స్థావరాల్లోకి రహస్యంగా ప్రవేశించి దాడులు చేయవచ్చు. నాగాస్త్ర 1 డ్రోన్లు శత్రువుల భూభాగంలోకి వెళ్లి విధ్వంసం కలిగిస్తాయి. అత్యవసర సేకరణ అధికారాల కింద సోలార్ ఇండస్ట్రీస్ ఎకనామిక్స్ ఎక్స్‌ప్లోజివ్స్ లిమిటెడ్‌కి గతంలోనే వీటి తయారీకి ఆర్డర్ ఇచ్చింది భారత సైన్యం. ఈ డ్రోన్లను సైనిక భాషలో మందుగుండు సామగ్రి అంటారు. వీటిని భూమి నుంచి సులభంగా ప్రయోగించవచ్చు. 1.5 కిలోల పేలుడు వార్ హెడ్‌లను మోసుకెళ్లడంలోనూ ఎలాంటి ఇబ్బంది ఉండదు. టెర్రరిస్ట్ లాంచ్ ప్యాడ్లు, శత్రువుల శిక్షణా శిబిరాలను ఈ డ్రోన్లతో దాడులు జరపవచ్చు. ఈ డ్రోన్ల బరువు తొమ్మిది కిలోలు ఉంటుంది. ఇది ఒకేసారి 60 నిమిషాల పాటు ఎగరగలదు. కార్యాచరణ పరిధి రెండు భాగాలుగా విభజించబడింది. వీడియో లింక్ పరిధి 15 కిలోమీటర్లు. 4500 మీటర్ల ఎత్తులో ఎగిరే ఈ డ్రోన్ శత్రు ట్యాంకులు, బంకర్లు, సాయుధ వాహనాలు, ఆయుధ డిపోలు లేదా సైనిక బృందాలపై నేరుగా దాడి చేయగలదు. రక్షణ రంగంలో మేక్ ఇన్ ఇండియా కింద సైన్యం 480 నాగాస్త్ర 1 డ్రోన్‌లను ఆర్డర్ చేసింది. ఈ డీల్ విలువ 300 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. మొదటిసారిగా ఇలాంటి డ్రోన్లను నాగపూర్‌కు చెందిన ఇఇఒ కంపెనీ విదేశాల నుంచి కొనుగోలు చేసింది. వాటిని సైన్యానికి కావాల్సిన విధంగా రూపొందించింది. నాగాస్త్ర 1 డ్రోన్లతో భారత సైన్యం చేతికి మరో అత్యాధునిక అస్త్రం వచ్చి చేరినట్టయింది.

## ప్రోబా3లో సాంకేతిక లోపం..



**శ్రీహరికోట:** పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం వాయిదా పడింది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఇవాళ నింగికి ఎగరాల్సిన ప్రోబా3 స్పేస్‌క్రాఫ్ట్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ప్రయోగాన్ని రేపటికి వాయిదా వేస్తున్నట్లు ఇస్రో ప్రకటించింది. గురువారం సాయంత్రం 4.12 నిమిషాలకు ప్రయోగం ఉంటుందని ఇస్రో చెప్పింది. కృత్రిమ సూర్య గ్రహణాన్ని సృష్టించడం ద్వారా భానుడి గుట్టు విప్పేందుకు ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ)కు చెందిన ప్రోబా-3 మిషన్ శాటిలైట్లను ఇస్రో నింగిలోకి పంపుతున్నది. నిజానికి ఇవాళ సాయంత్రం 4.06 గంటలకు పీఎస్ఎల్వీ-సీ59 రాకెట్ ద్వారా ఈ ప్రయోగాన్ని నిర్వహించాల్సి ఉంది. కానీ సాంకేతిక లోపంతో ప్రయోగాన్ని వాయిదా వేశారు. ప్రోబా-3 మిషన్‌లో రెండు ఉపగ్రహాలు (కరోనాగ్రాఫ్ స్పేస్‌క్రాఫ్ట్, ఆక్యుల్టర్ స్పేస్‌క్రాఫ్ట్) ఉన్నాయి. మొత్తం దాదాపు 550 కిలోల బరువు ఉండే ఈ ఉపగ్రహాలను అతి దీర్ఘవృత్తాకార కక్ష్యలో ప్రవేశపెడతారు. కృత్రిమ గ్రహణాన్ని సృష్టించడం ద్వారా సూర్యుడి బాహ్య వాతావరణమైన కరోనాను అధ్యయనం చేయడమే ప్రోబా-3 లక్ష్యం. ఆ రెండు ఉపగ్రహాలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ క్రమపద్ధతిలో భూకక్ష్యలో విహరించనున్నాయి.

# ప్రపంచంలో మేటి ఐటీ

-మొదటిపేజీ తరువాయి

ఆఫీసర్ హాన్సెన్ మాట్లాడుతూ.. డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. 'ప్రపంచ వ్యాప్తంగా ఐటీ, ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ అభివృద్ధికి హైదరాబాద్ కేంద్రంగా ఉందని తెలిపారు. ఇప్పటికే ప్రపంచంలో పేరొందిన ఐదు టెక్ కంపెనీలు గూగుల్, మైక్రోసాఫ్ట్, ఆపిల్, అమెజాన్, ఫేస్‌బుక్ ఇక్కడే ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం సేఫ్టీ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా సైబర్ సేఫ్టీ సమస్యలను వేగంగా పరిష్కరించే వీలుంటుందని అభిప్రాయపడ్డారు.

**ప్రపంచంలోనే ఐదవది..**

హైదరాబాద్ వేదికగా స్థాపిస్తున్న ఈ సెంటర్.. ప్రపంచంలోనే ఐదవది. ఏషియా పసిఫిక్ జోన్‌లో.. టోక్యో అనంతరం ఏర్పాటు చేస్తున్న రెండో సెంటర్ ఇదే కావడం గమనార్హం. అధునాతన భద్రతతోపాటు ఆన్‌లైన్ భద్రత ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ కీలక పాత్ర పోషిస్తుంది. అంటే.. ప్రత్యేకమైన అంతర్జాతీయ సైబర్ సెక్యూరిటీ హబ్ అని చెప్పవచ్చు.

**ప్రపంచంనే అతి పెద్ద కార్యాలయం..**

అత్యాధునిక పరిశోధన, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రత, సైబర్ సెక్యూరిటీ నిపుణులు, పరిశోధకులకు ఈ సేఫ్టీ సెంటర్ సహకార వేదికగా ఉపయోగపడుతుందని ఐటీ నిపుణులు చెబుతున్నారు. దేశంలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించి, ఉపాధి పెంచడం, సైబర్ సెక్యూరిటీ సామర్థ్యాలు పెంపొందించే లక్ష్యంగా ఈ సెంటర్ పని చేయనుందని వివరిస్తున్నారు. ఇప్పటికే గూగుల సంస్థలో భారీ సంఖ్యలో ఉద్యోగులున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద



కార్యాలయాన్ని గూగుల్.. హైదరాబాద్‌లో నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే.

**పలు రాష్ట్రాలు పోటీ..**

ఇక ఈ ఏడాది అక్టోబర్ 3వ తేదీన గూగుల్ ఫర్ ఇండియా 2024 కాన్‌క్లేవ్ జరిగింది. ఈ కాన్‌క్లేవ్ వేదికగా సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు విషయాన్ని ఆ కంపెనీ ప్రకటించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో నాటి నుంచి గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ తమ రాష్ట్రంలోనే నెలకొల్పాలని.. గూగుల్ పెట్టుబడులను ఆహ్వానించేందుకు వివిధ రాష్ట్రాలు తీవ్రంగా పోటీ పడ్డాయి. కానీ గూగుల్ సంస్థ మాత్రం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు సుముఖత వ్యక్తం చేసింది.

**ఇటీవల యూఎస్‌లో పర్యటించిన సీఎం**

మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఇటీవల అమెరికాలో పర్యటించారు. ఈ సందర్భంగా గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఆ క్రమంలో హైదరాబాద్ వేదికగా ఈ అత్యాధునిక సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపించింది. ఈ సెంటర్ ఏర్పాటు ద్వారా వేల సంఖలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

# సింహాల్లా పోరాడుతున్న మా కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు

-మొదటిపేజీ తరువాయి

ఏదైతో ఉందో దాన్ని అనుసరించుకుని ఇవాళ జోసెఫ్ గోబెల్స్‌ను ఆదర్శంగా తీసుకుని ఈ సీఎం, మంత్రివర్గం ప్రయత్నం చేస్తోంది. ప్రజలు, మీడియా దృష్టికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పుల గురించి తెలియజేయాలని ఈ సమావేశం నిర్వహించాం అని కేటీఆర్ తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నిన్నటికి సంవత్సరం అయింది. బాక్సింగ్ క్రీడలో ఒక సామెత ఉంటది.. ఎంత గట్టిగా పంచ్ విసరగలిగామన్నది కాదు.. ఎంత గట్టిగా పంచ్‌ను విసిరినా తట్టుకుని తిరిగి నిలబడాలన్నది ముఖ్యం. ఇది క్రీడాకారుడికి పరీక్ష. ఆ విధంగా ఈ ఏడాది కాలంలో బీఆర్ఎస్ అనేక ఆటుపోట్లు ఎదుర్కొంది. అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలైన, కేసీఆర్‌కు గాయమైనా.. కవితను అరెస్టు చేసి ఐదున్నర నెలలు జైల్లో పెట్టినా, పార్లమెంట్ ఎన్నికల్లో ఊహించని ఓటమి పాలైనా.. మా పార్టీ జెండా మీద గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరినా.. కేసులు పెట్టినా, అవమానాలకు గురి చేసినా తట్టుకుని నిలబడ్డాం. లగచర్లలో గిరిజన రైతుల పక్షానా నిలబడ్డాం. ప్రజలకు ఏ సమస్య వచ్చినా పోరుబాట పట్టామని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ రోజు తెలంగాణ భవన్ జనతా గ్యారేజ్‌గా మారింది. హైడ్రా, మూసీ బాధితులతో పాటు పలువురు క్యూ కడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ బాధితులు తమ వేదనను చెప్పుకుంటున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఉండాలి.. తెలంగాణకు కేసీఆర్ శ్రీరామరక్ష అని వాలంటీర్లుగా పని చేస్తున్న వారికి, సోషల్ మీడియా సైనికులకు, ప్రతి రోజు కాంగ్రెస్‌తో తలపడుతున్న కార్యకర్తలకు, కేసులకు వెరవ కుండా సింహాల్లా పోరాడుతున్న నాయకులకు ధన్యవాదాలు అని కేటీఆర్ తెలిపారు.

**తెలంగాణ ఉద్యమ చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలి**

తెలంగాణ ఉద్యమ చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలి.. ఆ బాధ్యత మనందరిపై ఉన్నదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఇందు కోసం తెలంగాణ ఉద్యమ చరిత్ర నేపథ్యంతో పుస్తకాలను తేవాలని, ఉన్న పుస్తకాలను సమీకరించాలని కేటీఆర్ ఆకాంక్షించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ సాహితీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమ చరిత్రకు సంబంధించి పుస్తకాలు వేల సంఖ్యలో రావాలని సాహితీవేత్తలు కోరారు. ఆ బాధ్యత నేను స్వయంగా తీసుకుంటాను. తెలంగాణలో ఉన్న అజ్ఞాత సూర్యులను



వెలుగులోకి తీసుకువస్తాను. డీఎంకే మాజీ ఎమ్మెల్యే సీఆర్ శేఖర్.. ఇటీవలే నన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. అంబేద్కర్, గాంధీ జీవితానికి సంబంధించిన పుస్తకాలు నాకిచ్చి ఫొటో దిగారు. ఈ పుస్తకాలు ఎందుకు తీసుకొచ్చావని అడిగితే.. మేం మా పార్టీ ఐడియాలజీకి సంబంధించిన బుక్స్ బహుమతిగా ఇస్తాం. హైదరాబాద్‌కు రాగానే మీకు పుస్తకాలు ఇచ్చేందుకు హిమాలయ బుక్ డిపో వెళ్లాను. అక్కడ తెలంగాణ చరిత్ర పుస్తకాలు లేవు.. దొరికిన ఈ రెండు పుస్తకాలు ఇచ్చాను అనేసరికి కొద్దిగా మనసులో గాయమైనట్లు అనిపించింది. మనసు చివుక్కుమంది. కాబట్టి తెలంగాణ ఉద్యమ చరిత్ర పుస్తకాలు చాలా రావాల్సిన అవసరం ఉంది. చాలా మంది పుస్తకాలు రాశారు. ఇవాళ పరిమితమైన స్థాయిలో ఇక్కడ పుస్తక ప్రదర్శన నిర్వహించాం. వచ్చే ఏడాది బ్రహ్మాండంగా చేసుకుందాం. వేల పుస్తకాలు సమీకరిద్దాం. ఈ సాహితీ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి రెండు కమిటీలు ఏర్పాటు చేస్తామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి మూడు పార్శ్వాలు ఉన్నాయని ప్రొఫెసర్ జయశంకర్ చెబుతుండేవారు. ఒకటి భావజాల వ్యాప్తి.. అంటే ప్రజలకు మోసం జరిగినప్పుడు, ప్రభుత్వాలు ప్రజలను విస్మరించినప్పుడు ఎప్పటికప్పుడు చర్చ జరగాలి. రెండోది ఆందోళన పథం.. సందర్భం వచ్చినప్పుడు ఆందోళన జరగాలి. లగచర్ల, అదానీ విషయంలో సందర్భానుసారంగా ఆందోళన నిర్వహించాం. ఆందోళన పథంలో వెనుకాడొద్దు. మూడోది ప్రజాస్వామ్య ప్రక్రియ.. ప్రజాస్వామికంగానే మన హక్కులను, డిమాండ్లను నెరవేర్చుకోవాలి. ఈ మూడింటిలో కవులు, కళాకారులు, సాహితీవేత్తల పాత్ర చాలా ముఖ్యం. కాబట్టి తెలంగాణ చరిత్రను భవిష్యత్ తరాలకు అందజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కేటీఆర్ తెలిపారు.

**అప్పుల లెక్కలు కాదు.. హామీల లెక్కలు చెప్పు**

అప్పుల లెక్కలు కాదు.. హామీల లెక్కలు చెప్పు.. వడ్డీల ముచ్చట్లు కాదు.. వాగ్దానాల ముచ్చట్లు చెప్పు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. అప్పులపై కారుకూతలు కాదు.. దమ్ముంటే నీ అసమర్థ పాలనపై శ్వేతపత్రం విడుదల చేయ్ అని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. తెలంగాణలో ఏడాది పాలనలో రేవంత్ రెడ్డి లక్ష కోట్ల అప్పులు కొత్తగా చేశారు. రాష్ట్రం అధోగతి పాలైంది.. ప్రజలు తిప్పలపాలయ్యారు. రేవంత్ బ్రదర్సేమో కోట్లకు పడగలెత్తారు. రేవంత్ పాలన అంటే గుర్తుకొచ్చేది లక్ష కోట్ల అప్పులు, దారుణ ఘాతుకాలు, తప్పులు. ఈ ఏడాదిలో ఏం సాధించావు అంటే సమాధానం లేదు. ఆర్భాటం ,హడావుడి చేస్తున్నారు. ముఖ్యమంత్రి తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు మళ్లీ అప్పులు అంటూ తప్పుడు కూతలు కూస్తున్నాడు. అప్పుల మీద కాదు.. నీ తప్పుల మీద చర్చ జరగాలి. ఇవాళ సూటిగా అడుగుతున్నాం దమ్ముంటే సమాధానం చెప్పు. సీఎం పదవి చేపట్టిన తర్వాత ఆ పదవి స్థాయి దిగజార్చావు. నీ ప్రభుత్వంలో మీ బ్రదర్స్ బాగుపడ్డారు. వారికి లాభం జరిగింది. రాష్ట్రానికి వెయ్యి కోట్ల పెట్టుబడులు ఇచ్చే స్థాయికి అనుముల బ్రదర్స్ ఎదిగారని ప్రజలు అనుకుంటున్నారు. వచ్చే ఏడాది ఫోర్బ్స్ జాబితాలో రిచెస్ట్ బ్రదర్స్ ఎవరంటే అనుముల బ్రదర్స్ అని వస్తదమో.. అదానీని కూడా దాటేస్తారేమో అని ప్రజలు అనుకుంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. నీ ఏలుబడిలో రాష్ట్రానికి రాబడి తెచ్చే తెలివి లేదు. సంపద పెంచే సోయి లేదు. పాజిటివ్ పని చేసిన ముఖం లేదు. తెల్లారి లేస్తే కాకి కూతలు.. కేసీఆర్ మీద తిట్లు.. దేవుళ్ల మీద ఒట్లు.. ఇచ్చిన హామీలకు తూట్లు పొడిచావు. రాష్ట్ర ప్రతిష్ట పెంచాల్సింది పోయి.. దివ్యంగా ఉన్న రాష్ట్రం దివాళా తీసిందని ఆరోపణలు చేసిన దివాళాకోరు సీఎంవి నీవు. కొత్త పరిశ్రమలు కాదు.. ఉన్న పరిశ్రమలు తరలిపోతున్నాయి. ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు తీరని అన్యాయం చేస్తున్నారు. ఇవాళ కొత్త స్లోగన్ పెట్టుకున్నాడు.. తెలంగాణ రైజింగ్ అని అంటున్నడు. అనుముల బ్రదర్స్ రైజింగ్ అని పెట్టుకోవాలి. తెలంగాణ మాత్రం ఫాలింగ్ అని చెప్పాలి. పన్నెండు పాలన మొత్తం అసత్యాలు, అటెన్షన్ డైవర్షన్ స్కీంలు తప్ప ఏం పీకారు. అబద్దాల కోరుగా తయారై మీడియా మేనేజ్‌మెంట్ చేస్తున్నావ్. ఆరు గ్యారెంటీల మీద చర్చ జరగొద్దని.. అప్పులు అంటూ కారుకూతలు కూస్తున్నావంటూ రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు.

# మరింతగా కిన్నెరసాని అందాలు

**ఖమ్మం :** కిన్నెరసాని.. తెలంగాణలో అద్భుత పర్యాటక కేంద్రం. కిన్నెరసాని ప్రకృతి అందాలను మాటల్లో వర్ణించలేం.. అక్షరాల్లో రాయలేం. ఇక్కడికెళ్లే అహ్లాదం, ఆనందం లభిస్తాయని పర్యాటకులు చెబుతారు. అలాంటి టూరిజం స్పాట్‌పై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. మరిన్ని సౌకర్యాలను అందుబాటులోకి తెస్తోంది. పర్యాటకులను అమితంగా ఆకట్టుకునే ప్రదేశం కిన్నెరసాని. ఇక్కడికి వచ్చే టూరిస్టులను మరింత ఆకర్షించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యంగా జిల్లా కలెక్టర్ పర్యాటకులతో మాట్లాడి.. అభిప్రాయాలు సేకరించారు. అధికారులతో సమీక్షించి కార్యాచరణ ప్రారంభించారు. ప్రకృతి అందాలకు మరిన్ని సొబగులు జోడిస్తున్నారు. కిన్నెరసాని ద్వీపంలో కాటేజీ నిర్మాణానికి చర్యలు చేపట్టారు. ఇటీవలే హైదరాబాద్ నుంచి వచ్చిన ఓ సంస్థ బృందం దీనిపై పరిశీలన జరిపింది. వెదురుతో కాటేజీ నిర్మించడానికి అవకాశం ఉన్నట్లు తేల్చింది. వీటిని నిర్మిస్తే పర్యాటకుల చిరకాల కోరిక నెరవేరినట్లే. ఆనంద ద్వీపం దగ్గరకు వెళ్లాలని పర్యాటకులు ఉత్సాహపడతారు. కాటేజీలు నిర్మిస్తే అక్కడి అందాలను వీక్షించడానికి మార్గం సుగమం అవుతుంది. కిన్నెరసాని పర్యాటక కేంద్రం ప్రధాన ద్వారానికి కొత్త కళ తెచ్చేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. టోల్‌గేట్ సమీపంలో వెదురుతో రెండు వంతెనలు నిర్మించాలని ప్రతిపాదించారు. ఇది కూడా త్వరలో అందుబాటులోకి వచ్చే అవకాశముంది. కిన్నెరసాని సమీపంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు అనువుగా కళా వేదిక నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించారు. వెదురు కళాకృతులతో వేదిక ప్రాంతాన్ని తీర్చిదిద్దనున్నారు. కిన్నెరసాని పర్యాటక కేంద్రంలోని షెడ్‌ను క్యాంటీన్‌గా మార్చాలని అధికారులు ప్రయత్నిస్తున్నారు. దీని నిర్వహణ బాధ్యతలను మహిళలకు అప్పగించాలని భావిస్తున్నారు. ఇక్కడా వెదురుతో తయారు చేసిన బల్లలకే ప్రాధాన్యమివ్వాలని నిర్ణయించారు. కిన్నెరసాని కాలువకు రెండుపక్కలా రెయిలింగ్ ఏర్పాటు చేయనున్నారు. పర్యాటకులు కూర్చునేందుకు వీలుగా బల్లలను వేయనున్నారు. ఇక్కడ నీటి ప్రవాహంపై విహరించేందుకు నాటు పుట్టీలు ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఈ పనులు జరిగితే పర్యాటకులకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి వచ్చినట్టు అవుతుంది. తద్వారా టూరిస్టుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ కిన్నెరసానిపై ఫోకస్ పెట్టారు. ఇక్కడ పనులు త్వరగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైన నిధులు, అనుమతులు తొందరగా మంజూరు అయ్యేలా తొరవ చూపిస్తున్నారు

# శీతాకాలంలో వేడివేడిగా సమావేశాలు



-మొదటిపేజీ తరువాయి

చర్చకు పెట్టబోతుందట. ఏడాది కాలంలో రైతాంగానికి 58 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూర్చినట్లు సభా వేదికగా వివరిస్తారట. 52 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని కూడా చెప్పుకోవాలనుకుంటోంది కాంగ్రెస్ ప్రభుత్వం. వీటితో పాటు విద్య, వైద్యం అన్ని శాఖల్లో జరిగిన అభివృద్ధిపై వివరిస్తారట. అంతేకాదు బీఆర్ఎస్ హయాంలో జరిగిన అప్పులు..వాటి వడ్డీలు ఇలా అన్ని లెక్కలు అసెంబ్లీ వేదికగా ప్రజల ముందు పెడుతామంటున్నారు హస్తం నేతలు.అయితే ఈసారి అసెంబ్లీ సమావేశాలను గత సెషన్ కంటే బెటర్‌గా యూజ్ చేసుకోవాలని భావిస్తోంది ప్రతిపక్షం బీఆర్ఎస్. ఇప్పటికే ప్రభుత్వ విధానాలపై నిత్యం పోరాడుతూ ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేస్తోంది గులాబీ పార్టీ. అసెంబ్లీ వేదికగా ఆరు గ్యారెంటీలపై గట్టి పట్టు పట్టాలని చూస్తుంది. రుణమాఫీలో లోపాలను వివరించడంతో పాటు ..ఇంకా ఎంతమందికి లోన్ మాఫీ కాలేదో లెక్కలతో సహా వివరించేందుకు రెడీ అవుతోందట.ఇక రైతుబంధుపై కూడా అసెంబ్లీ వేదికగా ప్రశ్నించాలని భావిస్తోంది బీఆర్ఎస్. గురుకులాలు, హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ ఘటనలను ప్రస్తావించనున్నారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన హామీపై కూడా నిలదీస్తామంటున్నారు గులాబీ నేతలు. పారిశ్రామిక విధానం, మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని బీఆర్ఎస్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.మరో ప్రతిపక్షం బీజేపీ కూడా అధికార పార్టీని నిలదీయాలని భావిస్తోంది. ఇప్పటికీ ఆరు గ్యారెంటీలకు సంబంధించి.. 66 అబద్ధాలు అంటూ ప్రచారం చేస్తుంది. కాంగ్రెస్ ఏడాది పాలనపై చార్జ్‌షీట్‌ను కూడా విడుదల చేసింది బీజేపీ. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు.. తలా కొన్ని సబ్జెక్టులను తీసుకుని ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని వ్యూహం రచిస్తోంది కమలదళం.అయితే ప్రతిపక్షాలు ఏయే అంశాలు లేవనెత్తే అవకాశం ఉందో ఇప్పటికే ప్రభుత్వం ఓ అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. అందుకు తగ్గట్లుగా సమాధానాలు, అవసరమైతే ఎదురుదాడికి కూడా వెనకాడొద్దని వ్యూహ రచన రెడీ చేస్తోందట. బీఆర్ఎస్ హయాంలో ఏ విధంగా శ్వేతపత్రాలు విడుదల చేశారో..అవసరమైతే ఈసారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలనే ఆలోచన కూడా చేస్తున్నారట కాంగ్రెస్ పెద్దలు.మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారని..పదేళ్ల కాలంలో ఒక గ్రూప్–1ఉద్యోగం కూడా ఇవ్వలేకపోయారని ఇలా వివిధ రంగాల్లో బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగట్టాలని అనకుంటుందట కాంగ్రెస్ ప్రభుత్వం. పొలిటికల్‌గా కేసీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేసి విమర్శలు ఎక్కుపెట్టాలని ప్లాన్ సిద్ధం చేస్తుందట. ఇలా ఎవరి వ్యూహాలు వాళ్లకు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈసారి అసెంబ్లీ సెషన్ హాట్ హాట్‌గా కొనసాగే అవకాశం ఉంది. అయితే శాసనసభ సమావేశాలకు ప్రధాని ప్రతిపక్ష నేత, గులాబీ బాస్ కేసీఆర్ హాజరవుతారా లేదా అన్నది మాత్రం సస్పెన్స్‌గానే కొనసాగుతోంది

# మోదం.. ఖేదం

**హైదరాబాద్ :** ఏడాది పరిపాలన పూర్తయిన తర్వాత ఎవరికైనా కూడా ఆత్మ పరిశీలన ఉంటుంది. సింహావలోకనం కూడా ఉంటుంది. మరి రేవంత్ రెడ్డికి తెలంగాణలో ఎలాంటి పరిస్థితి ఎదురవుతోంది? ఆయన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చారా? హైకమాండ్ లక్ష్యాలను సాధించారా? ఎటువంటి సవాళ్లను ఎదుర్కొంటున్నారు? ఎటువంటి సమస్యలను కొని తెచ్చుకున్నారు?ముఖ్యమంత్రిగా ఏడాది కాలం పూర్తిచేసుకుని రెండవ ఏడాదిలోకి రేవంత్ ప్రవేశించారు. ప్రభుత్వ అధినేతగా తన మార్క్ చూపించడంతోపాటు.. మార్పును కూడా ప్రజలకు అనుభవంలోకి తెచ్చారు. తన బృందంతో కలిసి పనిచేస్తూ కొత్త కొత్త విజయాలను నమోదు చేశారు. దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా.. ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ.. రైతులకు రెండు లక్షల వరకు రుణ మాఫీ చేసి సరికొత్త ఘనత సృష్టించారు. అంతేకాదు తక్కువ సమయంలోనే ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసి రికార్డు సృష్టించారు. సన్న ధాన్యం పండించిన రైతులకు క్వింటా కు 500 చొప్పున బోనస్ ఇస్తున్నారు. ఇక మూసి నదిని సుందరీకరించేందుకు అడుగులు పడుతున్నాయి. వచ్చే 50 సంవత్సరాల అవసరాలు తీర్చే విధంగా హైదరాబాదు నగరం అభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తున్నారు. దక్షిణ భారతదేశంలోని అతిపెద్ద స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణానికి రేవంత్ ముందడుగు వేస్తున్నారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కంకణబద్ధమై ఉన్నట్టు సీఎంవో కార్యాలయం ప్రకటించింది. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించింది.. 500 కు వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తోంది. 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వాడే గృహాలకు ఉచితంగా కరెంట్ సప్లై చేస్తోంది. పంట పొలాలకు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా అవుతుంది.. హైదరాబాద్ నగరంలో కాలుష్యం తగ్గించడానికి 3000 వరకు ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టనున్నారు. బాపూ ఘాట్ ప్రాంతంలో అతిపెద్ద గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్ నగర వాసులకు గోదావరి నుంచి తాగునీరు అందిస్తున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ కు కంటే మెరుగ్గా ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేయనున్నారు.కొంతకాలంగా నిర్లక్ష్యానికి గురైన రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల కాస్మెటిక్ చార్జీలను పెంచింది రేవంత్ ప్రభుత్వం.. మహిళల ఆర్థిక స్వావలంబనకు అడుగులు వేస్తున్నది. బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం ప్రపంచ స్థాయిలోనే విద్యాలయాలు ఏర్పాటు కానున్నాయి. ధరణి పోర్టల్. ఎన్ఐసీ కి అప్పగించారు. మీడియాకు స్వేచ్ఛ కల్పించారు. మాదకద్రవ్యాలపై ఉక్కు పాదం మోపారు. పెట్టుబడులను కూడా భారీగా ఆకర్షిస్తున్నారు. ప్రాంతీయ బాహ్య వలయ రహదారి, రైలు ప్రాజెక్టులను కేంద్రం మంజూరు చేయడంతో తెలంగాణ దిశ మరింతగా మారనుంది. టైర్ -2 పట్టణాలలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు కానున్నాయి. వరంగల్ నగరాన్ని రెండవ రాజధానిగా తీర్చిదిద్దే కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇక ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి వ్యక్తి పది లక్షల రూపాయల విలువైన ఉచిత వైద్యం అందించేందుకు ప్రణాళికలు పొందుతున్నాయి. ప్రతినెల ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు లభిస్తున్నాయి. తెలంగాణ తల్లి విగ్రహం సచివాలయం ఎదురుగా ఏర్పాటు కానుంది. ఇవన్నీ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సానుకూల అంశాలు.లగచర్ల, హైడ్రా, మూసీ నది వెంబటి నిర్మాణాలను పడగొట్టడం, ప్రభుత్వ వసతి గృహాల్లో నాసిరకమైన ఆహారం విద్యార్థులకు పెట్టడం, రుణమాఫీ కొంతమందికి కాకపోవడం వంటివి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారాయి. రైతు భరోసా కూడా ప్రభుత్వం ఖాతాలలో జమ చేయకపోవడం ఒకింత ఇబ్బందిగా మారింది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాకపోవడం లబ్ధిదారుల్లో అసహనాన్ని కలిగిస్తోంది. ఇవన్నీ కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రతిబంధకాలుగా నిలిచాయి. మరోవైపు భారత రాష్ట్ర సమితి కూడా వరుసగా విమర్శలు చేస్తోంది. సామాజిక మాధ్యమాల వేదికగా ప్రభుత్వాన్ని ఎండగడుతోంది. మొత్తంగా చూస్తే తొలి ఏడాది రేవంత్ రెడ్డికి కేక్ వాక్ కాకపోయినప్పటికీ.. మరి తీసిపారేదగ్గ పరిపాలన మాత్రం కాదని విశ్లేషకులు అంటున్నారు. తొలి ఏడాది రేవంత్ రెడ్డి 100కు 75 మార్కులు తెచ్చుకున్నారని చెబుతున్నారు.. పరిపాలనలో మరింత నూతన ఒరవడి కొనసాగిస్తే పెద్దగా ఇబ్బంది ఉండదని రాజకీయ విశ్లేషకులు వివరిస్తున్నారు.

# శ్రీరాముని వారధి కట్టిన సైన్యంలా తయారు కావాలి

**సత్యానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విశోక తీర్థ స్వామిజీ**

**జగిత్యాల :** రీల్ హీరోలం కాదు.. రియల్ హీరోలుగా ఒక కృష్ణ దాసుగా, ఒక అర్జుననిగా, శ్రీరాముని వారధి కట్టిన సైన్యంలా తయారు కావాలని సత్యానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విశోక తీర్థ స్వామిజీ పిలుపు నిచ్చారు.. బుధవారం జిల్లా కేంద్రంలో హిందూ ఏకత ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ లో కృష్ణ దాస్ ను అరెస్ట్ నిరసిస్తూ విశేష సంఖ్యలో వివిధ ధార్మిక కుల సంఘాల, ఆధ్యాత్మిక సంఘాల సంయుక్తంగా నిరసన ర్యాలీలో చేపట్టారు. ఈ ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రామాయణంలో సాక్షాత్తు విష్ణుమూర్తి అస్త్రం పట్టి అమ్మవారిని కాపాడుకోగలిగాడని మహాభారతంలో శ్రీకృష్ణ పరమాత్మ యుద్ధం చేయడానికి అర్జునుడికి ధైర్యం కల్పించి యుద్ధం చేయించి ధర్మం కాపాడాడని రామాయణ భారతాలను ఉటంకించారు. కేవలం ఆలయాలకు వెళ్లడమే హిందుత్వం కాదు, బొట్టు పెట్టుకుంటే హిందువులం కాదు, పూజా క్రతువులు చేస్తే హిందువులం కాదు ,మనం వెళ్లే ఆలయానికి ఇబ్బంది వస్తే తన కుటుంబంతో సహా కలసి పోరాడుతానని ఎవడైతే ఆలయాన్ని కూల్చిన వాడిని కనపడకుండా చేస్తానను అనే ధైర్యం హిందువులకు రావాలని ఆయన అన్నారు. ప్రఖ్యాతిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానంలో అపవిత్రం చేశారని అదేవిధంగా ఏపీలో ఎన్నో దేవాలయాలు కూల్చివేశారని ఇప్పటికే ఎన్నో ఆలయాలు ధ్వంసం అయ్యాయని మనం కలిసి ఏకం కాకపోతే మన పక్కన ఉండే వాడే శత్రువుగా మారుతాడు అని అన్నారు. మనోధైర్యాన్ని చూపిద్దామా ? అని పలుమార్లు ప్రశ్నించారు. నిజామాబాదులో తమ ఆశ్రమానికి చుట్టుపక్కల హిందూ




వేతరుల వల్ల తమకు ఇబ్బంది కలిగిందని అక్కడి తమ ఆశ్రమాన్ని అమ్ముకోవాల్సిన దుర్గతి గమనిస్తే మనది హిందూ దేశమేనా? అన్న సంశయం కలుగుతుందని అన్నారు. ధర్మం నిలబెట్టాల్సిన అవసరం లేదా ?అని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్ లో కృష్ణ దాస్ అరెస్టుపై ఇస్లామిక్ తీవ్రవాదుల కుట్ర అని కృష్ణ దాసుకు న్యాయ సహాయం చేస్తామని ముందుకు వచ్చిన న్యాయవాదిపై దాడి చేయడం శోచనీయమన్నారు.. బంగ్లాదేశ్ స్వదేశంగా అవతరించడానికి భారత ప్రభుత్వం ,భారత సైన్యం ఎంతో త్యాగం చేసిందని తాము సెక్యులర్ వాదులుగా ఉంటామన్న బంగ్లాదేశ్ నేడు మతరాజ్యంగా మార్చడానికి హిందువులపై, దేవాలయాలపై దాడులు చేస్తున్నట్లు తెలుస్తుందని అన్నారు. మన దేశ ప్రభుత్వం అంతర్జాతీయంగా ఒత్తిడి తెచ్చి బంగ్లాదేశ్ లోని హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ర్యాలీలో శ్రీకృష్ణ ఆనంద గిరి స్వామి, జగదీశ్వరానంద స్వామి, శ్రీ ఆత్మానంద గిరి స్వామి, విషుశర్మ ,లక్ష్మీనారాయణ స్వామి ,మానాల కిషన్ గురుస్వామి, దశరథ్ రెడ్డి గురుస్వామి ,డాక్టర్. వెంకటరాజిరెడ్డి, డాక్టర్. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, జిడిగే పురుషోత్తం, పద్మాకర్, వివిధ ధార్మిక, ఆధ్యాత్మిక, కుల సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

# పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత వచ్చేలా కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**పెగడపల్లి మాడల్ స్కూల్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**జగిత్యాల :** పదవ తరగతిలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు.బుధవారం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మాడల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలను మొత్తం సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి



తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపాయాల గురించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారా లేదా అని ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులను ఉపాధ్యాయులు ఏ విదంగా బోధిస్తున్నారని అలాగే సెలబస్ ఎంతవరకు అయిందని కలెక్టర్ తెలుసుకున్నారు.10వ తరగతి విద్యార్థులకు వంద శాతం ఉత్తీర్ణత వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వంద శాతం ప్రగతి సాధించే విధంగా విద్యా బోధనకు కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించి, నాణ్యమైన అహర పదార్థాలు, తగిన సమయ పాలన పాటించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.మధు సుధన్,జిల్లా విద్యాధికారి కె. రాము, ఎమ్మార్వో, ఎంపీడీవో , తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల లెక్కలు కాదు.. హామీల లెక్కలు చెప్పు

**వడ్డీల ముచ్చట్లు కాదు.. వాగ్దానాల ముచ్చట్లు చెప్పు**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్**



**హైదరాబాద్ :** అప్పుల లెక్కలు కాదు.. హామీల లెక్కలు చెప్పు.. వడ్డీల ముచ్చట్లు కాదు.. వాగ్దానాల ముచ్చట్లు చెప్పు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. అప్పులపై కారుకూతలు కాదు.. దమ్ముంటే నీ అసమర్థ పాలనపై శ్వేతపత్రం విడుదల చేయ్ అని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.తెలంగాణలో ఏడాది పాలనలో రేవంత్ రెడ్డి లక్ష కోట్ల అప్పులు కొత్తగా చేశారు. రాష్ట్రం అధోగతి పాలైంది.. ప్రజలు తిప్పలపాలయ్యారు. రేవంత్ బ్రదర్సేమో కోట్లకు పడగలెత్తారు. రేవంత్ పాలన అంటే గుర్తుకొచ్చేది లక్ష కోట్ల అప్పులు, దారుణ ఘాతుకాలు, తప్పులు. ఈ ఏడాదిలో ఏం సాధించావు అంటే సమాధానం లేదు. ఆర్భాటం ,హడావుడి చేస్తున్నారు. ముఖ్యమంత్రి తన తప్పులను కప్పిపుచ్చుకునేం దుకు మళ్లీ అప్పులు అంటూ తప్పుడు కూతలు కూస్తున్నాడు. అప్పుల మీద కాదు.. నీ తప్పుల మీద చర్చ జరగాలి. ఇవాళ సూటిగా అడుగుతున్నాం దమ్ముంటే సమాధానం చెప్పు. సీఎం పదవి చేపట్టిన తర్వాత ఆ పదవి స్థాయి దిగజార్చావు. నీ ప్రభుత్వంలో మీ బ్రదర్స్ బాగుపడ్డారు. వారికి లాభం జరిగింది. రాష్ట్రానికి వెయ్యి కోట్ల పెట్టుబడులు ఇచ్చే స్థాయికి అనుముల బ్రదర్స్ ఎదిగారని ప్రజలు అనుకుంటున్నారు. వచ్చే ఏడాది ఫోర్బ్స్ జాబితాలో రిచెస్ట్ బ్రదర్స్ ఎవరంటే అనుముల బ్రదర్స్ అని వస్తదమో.. అదానీని కూడా దాటేస్తారేమో అని ప్రజలు అనుకుంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.నీ ఏలుబడిలో రాష్ట్రానికి రాబడి తెచ్చే తెలివి లేదు. సంపద పెంచే సోయి లేదు. పాజిటివ్ పని చేసిన ముఖం లేదు. తెల్లారి లేస్తే కాకి కూతలు.. కేసీఆర్ మీద తిట్టు.. దేవుళ్ల మీద ఒట్లు.. ఇచ్చిన హామీలకు తూట్లు పొడిచావు. రాష్ట్ర ప్రతిష్ట పెంచాల్సింది పోయి.. దివ్యంగా ఉన్న రాష్ట్రం దివాళా తీసిందని ఆరోపణలు చేసిన దివాళాకోరు సీఎంవి నీవు. కొత్త పరిశ్రమలు కాదు.. ఉన్న పరిశ్రమలు తరలిపోతున్నాయి. ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు తీరని అన్యాయం చేస్తున్నారు. ఇవాళ కొత్త స్లోగన్ పెట్టుకున్నాడు.. తెలంగాణ రైజింగ్ అని అంటున్నడు. అనుముల బ్రదర్స్ రైజింగ్ అని పెట్టుకోవాలి. తెలంగాణ మాత్రం ఫాలింగ్ అని చెప్పాలి. పన్నెండు పాలన మొత్తం అసత్యాలు, అటెన్షన్ డైవర్షన్ స్కీంలు తప్ప ఏం పీకారు. అబద్దాల కోరుగా తయారై మీడియా మేనేజ్మెంట్ చేస్తున్నావ్. ఆరు గ్యారెంటీల మీద చర్చ జరగొద్దని.. అప్పులు అంటూ కారుకూతలు కూస్తున్నావంటూ రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు.

# ఆశా వర్కర్లల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**సీఐటీయూ జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన**

**కలెక్టరేట్ ముందు ఆశా వర్కర్లలు నిరసన కార్యక్రమం**

**జగిత్యాల :** వైద్యశాఖ ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు గత రెండేళ్ల క్రితం లెప్రసి,పల్స్ పోలియో ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ,వాటిని చెల్లించిన పిదపనే కొత్త సర్వేలను చేయించాలని సీఐటీయూ జగిత్యాల జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ సీఐటీయూ జిల్లా కన్వీనర్ సులోచన ఆధ్వర్యంలో జిల్లాలో పనిచేస్తున్న ఆశాలు పెద్ద ఎత్తున చేరుకుని జిల్లా కలెక్టరేట్ వద్ద బుధవారం నిరసన చేపట్టారు. కలెక్టరేట్ లోకి వెళ్లి సంబంధిత అధికారి కి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇద్దామన్న ఆశా వర్కర్లను లోనికి వెళ్ళనియకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి పోలీసులు అడ్డుకున్నారు. ప్రభుత్వం మా సమస్యలను తీర్చడంలో నిర్లక్ష్యం చేస్తోందని ఆశాలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సులోచన మాట్లాడుతూ ఆశాల సర్వే డబ్బుల విషయంలో మా నాయకులు కమిషనర్ కార్యాలయం అధికారులు డబ్బులు విడుదల చేశామని చెబుతు ప్రొసీడింగ్ ఆర్డర్ చుపెట్టారని జిల్లా అధికారులను అడిగితే మాకు రాలేదని నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారని ఆరోపించారు.ప్రొసిండింగ్ ఆర్డర్ ఉంటే డబ్బులు రాలేదని జిల్లా అధికారులు సమాధానం




చెబుతున్నారని ప్రభుత్వ అధికారులు రెండు నాల్కల ధోరణి అవలంబిస్తున్నారని సులోచన మండిపడ్డారు.బకాయిలు చెల్లించకుండా మళ్ళీ డిసెంబర్ 2 నుండి మళ్ళీ లెప్రసి సర్వేలు చేయమనడం సమంజసం కాదన్నారు.పెండింగ్ బిల్లులు చెల్లించి పిదపనే కొత్త సర్వేలు చేస్తారని, ప్రభుత్వం ఈ విషయంలో ఆశాలకు న్యాయం చేయాలని ఇందూరి సులోచన కోరారు. అనంతరం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధి కారి కి ఆశాలు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు మమత,సుజాత, లావణ్య,పద్మ,స్వప్న,రజిత, స్వప్న,విజయ, జమున,రూప, యశోద,లక్ష్మి, అనూష, జ్యోతి, సుశీల, భాగ్య,భాగ్యలక్ష్మి,సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ముష్రాన్ అహ్మద్



**వాస్తవ నేస్తం,భీంపూర్:** యువజన కాంగ్రెస్ భీంపూర్ మండల అధ్యక్ష బరిలో ఆన్లైన్ ఓటింగ్ ద్వారా జరిగిన ఎన్నికలలో బుధవారం వెలువడిన ఫలితాల్లో రెండవ సారి విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనను అన్ని విధాలుగా ప్రోత్సహించిన మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, యువకులకు, ఇంచార్జి ఆడే గజేందర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలందరి విజయం అని, నాపై నమ్మకంతో నా విజయానికి కృషి చేసిన ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకి, నాయకులకు పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. ఇంచార్జి ఆడే గజేందర్ నాయకత్వంలో యువకులు అందరిని కలుపుకొని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు

## హైకోర్టులో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్రెడ్డికి ఎదురుదెబ్బ

**హైదరాబాద్ :** హైకోర్టులో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్రెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. లగచర్ల ఘటనలో రిమాండ్ను సవాల్ చేస్తూ నరేందర్రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే బుధవారం విచారణ చేపట్టిన హైకోర్టు పట్నం నరేందర్రెడ్డి క్వాష్ పిటిషన్ కొట్టివేసింది.కాగా, లగచర్లలో ఫార్మా విలేజ్ కోసం భూసేకరణపై ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్ ప్రతీక్ జైన్ పై కొందరు దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. అయితే, ఈ ఘటన వెనుక పట్నం నరేందర్ రెడ్డి హస్తం ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకుని కొండగల్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపర్చారు. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యేకు జడ్జీ రిమాండ్ విధించారు. దీంతో ఆయనను పోలీసులు జైలుకు తరలించారు. ఇటీవల ఆయన రిమాండ్ గడువు ముగియడంతో మరోసారి పొడిగించింది కోర్టు. ఈ క్రమంలోనే రిమాండ్ ను సవాల్ చేస్తు వేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది.

## బంగారంపై పెట్టుబడికి ఇదే మంచి సమయం

**హైదరాబాద్ :** బంగారంపై పెట్టుబడి పెట్టాలనుకునే కస్టమర్లకు ఇదే మంచి సమయమని పి.సత్యనారాయణ జూలరీ మనేజర్ రాజేంద్ర సింగ్ అన్నారు. పెళ్లిళ్ల పండుగలు సీజన్ సమీపిస్తున్న తరుణంలో ప్రముఖ ఆభరణాల విక్రయ సంస్థ, పి. సత్యనారాయణ జువెలరీస్ 'వివాహ, పండుగ సీజన్ ఉత్సవ్' ఆఫర్లు ప్రకటించింది. డైమండ్లు, అన్ కట్ డైమండ్లు, ప్రెషస్ స్టోన్లపై ఫ్లాట్ 25% తగ్గింపు ఇస్తుంది. ఈ ప్రత్యేక ఆఫర్లు హైదరాబాద్ అన్ని పి.సత్యనారాయణ జూలరీ షోరూంల్లో ఈరోజు నుంచి డిసెంబర్ 1 వరకు అందుబాటులో ఉంటాయి తెలిపారు. ప్రతి ఏటా కొత్త డిజైనర్ కలెక్షన్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. సుమారు 70 సంవత్సరాలుగా తమ నిరంతర మద్దతు కోసం కస్టమర్లకు కృతజ్ఞతలు తెలుపుతూ, 916 హాల్మార్క్తో అత్యధిక నాణ్యతా ప్రమాణాలను నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా అధునాతన డిజైన్లను అందుబాటులో ఉంచడం మా సక్సెస్ ఫార్ములా అని వారు తెలిపారు.

## గ్రామ రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**తుగ్గలి :** మండల వ్యాప్తంగా డిసెంబర్ 6 నుండి 28వ తేదీ వరకు జరుగు గ్రామ రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తుగ్గలి మండల తహసిల్దార్ రమాదేవి తెలియజేశారు.బుధవారం రోజున స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులతో రెవెన్యూ గ్రామ సదస్సుల నిర్వహణ పై సమావేశాన్ని నిర్వహించారు.ఈ సభలో భాగంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఈ రెవెన్యూ గ్రామసభలో రైతుల నుండి వచ్చే భూ సమస్యలకు సంబంధించి అర్జీలను స్వీకరించి,భూ సమస్యల పరిష్కారం కొరకు అధికారులు కృషి చేయాలని ఆమె అధికారులకు తెలియజేశారు.6వ తేదీన బొందిమడుగుల గ్రామం నందు,10వ తేదీన ముక్కెళ్ల గ్రామం నందు,11వ తేదీన చెన్నంపల్లి గ్రామం నందు,13వ తేదీన పెండేకల్ గ్రామం నందు,18వ తేదీన కడమకుంట్ల గ్రామం నందు,19వ తేదీన పగిడిరాయి గ్రామం నందు,20వ తేదీన జొన్నగిరి గ్రామం నందు,21వ తేదీన ఎర్రగుడి గ్రామం నందు,24 వ తేదీన లింగనేనిదొడ్డి గ్రామం నందు,26 వ తేదీన తుగ్గలి గ్రామం నందు,27వ తేదీన రాతన గ్రామం నందు,28వ తేదీన ఎద్దుల దొడ్డి గ్రామం నందు రెవెన్యూ గ్రామ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ తెలియజేశారు.కావున ప్రజలు గ్రామ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని భూ సమస్యలను పరిష్కారం చేసుకోవాలని తహసిల్దార్ రమాదేవి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు,మండల సర్వేయర్ సుధాకర్, మండల వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## ఆమె త్యాగం వెలకట్టలేనిది

**కరీంనగర్ :** బతుకు..అందరినీ బతకనివ్వు అనే సందేశాన్ని స్వర్గీయ వీరగోని లక్ష్మి సమాజానికి అందించిందని వక్తలు అభిప్రాయపడ్డారు. మనిషి జీవితం, నడవడిక పుస్తకాలు నేర్పితే వచ్చేవి కావన్నారు. వీరగోని లక్ష్మి త్యాగం,సంఘర్షణ వెలకట్టలేనివని కొనియాడారు.బుధవారం కరీంనగర్ భగత్ నగర్ లోని బృందావన్ గార్డెన్స్ లో జరిగిన శరీర దాత వీరగోని లక్ష్మిసంస్మరణ సభకు కవులు, రచయితలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రాజకీయ వేత్తలు,పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పది రోజుల క్రితం ఉపాధ్యాయ సంఘం నాయకులు, రిటైర్డ్ ఎంఈఓ వీరగోని పెంటయ్య సతీమణి లక్ష్మి అనారోగ్యంతో మరణించగా ఆమె ఆశయం మేరకు కుటుంబ సభ్యులు పార్థివ దేహాన్ని చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీకి సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేశారు. కుటుంబ సభ్యులు, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం సంస్మరణ సభ నిర్వహించగా, ఇందులో పాల్గొన్న వ్యక్తులు మాట్లాడుతూ లక్ష్మి జీవించి ఉన్నప్పుడే కాదు, మరణించిన తరువాత కూడా సమాజానికి సందేశం ఇస్తూ పోయిందన్నారు.ఆమెను మానవీయ మహిళగా అభివర్ణించారు. మొద్దు బారిన హృదయాలున్న సమాజంలోమనం జీవిస్తున్నామని, అలాంటి సమాజంలో స్వచ్ఛమైన గోదావరి ప్రవాహం వలె లక్ష్మి ముందుకు సాగిందన్నారు. ప్రపంచ స్పృహ,లౌక్యం తెలిసిన వ్యక్తిగా ఆమెను కొనియాడారు. తాను చదువుకోకపోయినా.. సంఘర్షణలను తట్టుకొని నిలబడగలిగారని, మరణించేంతవరకు సాటివారిపై ప్రేమను కురిపిస్తూనే వచ్చారని చెప్పారు. అందుకే ఆమె చనిపోయినా, జీవితకాలం బతికి ఉండిపోతారని తెలిపారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు.శరీర దానం చేసిన సందర్భంగా లక్ష్మి భర్త వీరగోని పెంటయ్య,వారి కుమారులు సురేష్ మానస, నరేష్ -కృష్ణవేణి,కూతుర్లు అల్లుండ్లు సమత-తిరుపతి సౌజన్య-శ్రీనివాస్ లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, సలహాదారులు తాడూరు కరుణాకర్, కరీంనగర్ పట్టణ కన్వీనర్ యస్.రాజకనకయ్య జ్ఞాపిక అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ సునీల్ రావ్, బిజెపి నేత చల్ల నారాయణరెడ్డి, కాంగ్రెస్ కరీంనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘం నాయకులు రఘు శంకర్ రెడ్డి, కోల.రాజమల్లు, నారాయణరెడ్డి, ప్రముఖ కథా రచయిత అల్లం రాజయ్య, కవి అన్నవరం దేవేందర్, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్ర బాబు, రిటైర్డ్ ప్రిన్సిపల్ జి నాగేందర్, స్వర్గీయ ఆకుల భూమయ్య కుమార్తె ఆకుల కవిత, తదితరులుశరీర దాత లక్ష్మితో తమకు ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. తొలుత ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com